




HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 11-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# క్యాతనపల్లిలో కాంగ్రెస్‌కు అందని అధికార పీఠం



- దశాబ్దాల నిరీక్షణకు తెరపడేది ఎన్నడు?
- గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు అదే తీరు
- 2004, 2009లో అధికారం ఉన్నా దక్కని పీఠం.. నేడు అదే తంతు!
- మంత్రి ఇలాకాలో ప్రతిపక్షానికే పరిమితం కావడమేమిటి? కార్యకర్తల ఆవేదన

క్యాతనపల్లి, మార్చి 10 (క్రైమ్ మిర్రర్)

రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, క్యాతనపల్లి గడ్డపై మాత్రం దశాబ్దాలుగా 'అధికార పీఠం అందని ద్రాక్షగా మారింది. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి నేటి మున్సిపాలిటీ వరకు ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగిరిన సందర్భాలు అరుదుగా కనిపిస్తున్నాయి. దశాబ్దాల కాలంగా అధికారం కోసం ఎదురుచూస్తున్న కార్యకర్తలకు ప్రతి ఎన్నికల్లోనూ నిరాశే ఎదురవుతుండటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మిగతా 2లో

### బి.వెంకట్రావు తర్వాత నిలిచిన ప్రస్థానం!

క్యాతనపల్లి రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే దశాబ్దాల క్రితం క్యాతనపల్లి గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో బి. వెంకట్రావు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన గ్రామ సర్పంచ్ ,జడ్పీటిసి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ గానీ, అధికార పీఠం గానీ దక్కలేదు.పార్టీకి క్షేత్రస్థాయిలో బలమైన ఓటు బ్యాంక్ ఉన్నప్పటికీ, దానిని విజయంగా మలుచుకోవడంలో స్థానిక నేతలు వరుసగా విఫలమవుతూనే ఉన్నారని కార్యకర్తలు మండిపడుతున్నారు.

# నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- పూర్వ విద్యార్థుల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు
- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
- మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు

6లో

# ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి



**మార్చ్ 10, సిర్పూర్ (టి)(క్రైమ్ మిర్రర్):** ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హరిత అన్నారు. మంగళవారం కౌటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఏర్పాటు చేసిన పరిక్ష కేంద్ద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష తీరును పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్షల కు గైర్హాజరయ్యారని చీఫ్ సూప రిండేంట్ని అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే.హరిత మాట్లాడు తూ... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా పరీక్షలు జరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రం వద్ద త్రాగు నీరు, ఓ, ఆర్, ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరిండెంట్లు, ఇన్విజి లేటర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి కాంగ్రెస్‌కు అందని 'అధికార పీఠం'

**అధికారంలో ఉన్నా అదే 'ఓటమి' తంతు!**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయాల్లో కూడా క్యాతనపల్లిలో పార్టీ పరిస్థితి మారకపోవడం గమనార్హం.

**నాడు 2004, 2009లో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూడా క్యాతనపల్లి స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.

**నేడు మున్సిపాలిటీలో:**

గత ఎన్నికల్లో కేవలం ఒక సీటుకే పరిమితమైన పార్టీ, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి, స్థానిక ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉన్నప్పటికీ.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులకు గానూ కేవలం 7 వార్డులకే పరిమితం కావడం విశేషం. దశాబ్దాల కాలంగా రాష్ట్రంలో అధికారం ఉన్నా లేకపోయినా, ఇక్కడ మాత్రం ఓటమి తంతు కొనసాగుతుండటంపై పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**మంత్రి ఇలాకాలోనూ ప్రతిపక్ష పాత్రేనా?**

చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్రకే పరిమితం కావడం కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. "రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తున్నా, మన ఊర్లో ఎందుకు ఓడిపోతున్నాం?" అన్న ప్రశ్నకు స్థానిక నాయకత్వ లోపాలే కారణమని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా వేదికగా బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**ప్రక్షాళన కోరుతున్న కేడర్**

దశాబ్దాల ఓటముల చరిత్రను తిరగరాయాలంటే పార్టీలో సమూల మార్పులు అవసరమని ముఖ్య నాయకులు,కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పి, కష్టపడే కార్యకర్తలకు గుర్తింపునిస్తూ,సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. ఈ సుదీర్ఘ నిరీక్షణకు అధిష్టానం ఎప్పుడుతెర దించి, పార్టీని ప్రక్షాళన చేస్తుందో వేచి చూడాలి.

# ఘనంగా ఎస్ఆర్ఎం పాఠశాల ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం

**పేద విద్యార్థులకు తక్కువ ఫీజు తో కార్పొరేట్ విద్యను అందించాలి**

**పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకునీ ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ మార్చి 10 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: ఉన్నత విద్య క్రమ శిక్షణకు మారుపేరు ఎస్ఆర్ఎం పాఠశాలని, ప్రశాంత వాతావరణంలో కార్పోరేట్ అంగులతో విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఎస్ఆర్ఎం పాఠశాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు సోమవారం మున్సిపల్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ లో నిర్మించిన ఎస్ఆర్ఎం పాఠశాల ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కేసినేని శ్రీదేవి ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని ప్రశాంతంగా పరీక్షలు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించి పుట్టిన స్థలానికి పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు ఎస్ఆర్ఎం పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కు తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందించి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని యాజమాన్యాన్ని కోరారు కోదాడ పట్టణంలో కార్పొరేట్ పాఠశాలలకు పోటీపడి నిర్మించి విజయం అందిస్తున్నారని తెలిపారు పాఠశాలలోఅనుభవం





ఉన్న అధ్యాపకులతో విద్యను అందించి ఎన్నో విజయాలు సాధించిన పాఠశాల కరస్పాండెంట్ శ్రీదేవిని అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినిగా విద్యను అభ్యసించినప్పుడు కష్టాలు విద్యను ఏ విధంగా అభ్యసించారో క్రమశిక్షణతో ఉండాలోపిల్లలకు తెలియజేశారు పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలకు మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను పూలమాల సాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్ 8 వ వార్డు కౌన్సిలర్ రామ్ శెట్టి ఉదయశ్రీ శ్రీనివాస్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్, అధ్యాపక బృందం ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఘన నివాళులు

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సామాజిక సంస్కర్త సావిత్రి బాబు పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక నాయకులు, యువకులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే మహిళా విద్యకు పునాది వేసిన మహోనీయురాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు, మహిళలు చదువుకోవడానికి ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. మహిళలకు విద్య అందించాలని ఆమె చేసిన పోరాటం ఈరోజు సమాజానికి మార్గదర్శకమైందని అన్నారు. సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆమె చూపిన దారిలోనే ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు అత్తెలి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు వెంకటేష్, గాజులగూడెం శ్రీను, పిసరి శ్రీకాంత్, అల్లాడా అభిషేక్, గణేశ్, జైసింహ పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నూతనకల్‌లో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ మాట్లాడుతూ గ్యాస్ ధరను ఏకంగా రూ. 60 పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారని మండిపడ్డారు. పెరిగిన ధరలు ప్రజలకు గుదిబండగా మారాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం మల్టీనేషన్ కంపెనీలకు, కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ ప్రజలపై బారాలు మోపుతూ ఆ కంపెనీలకు రుణాలు మాఫీ చేస్తున్నారు తప్ప అధిక ధరలను నియంత్రించడంలో, అరికట్టడంలో వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ 13 ఏళ్ల పరిపాలన కాలంలో అధిక శాతం ధరలు పెరుగుతున్నాయని నేటి వరకు ఒక్క రూపాయి కూడా తగ్గించింది లేదని విమర్శించారు. ఏ ధరలు పెరిగిన సామాన్యులే బలవుతున్నారని , పార్లమెంట్లో ఎంపీలు ప్రజల సమస్యలను, అధిక ధరల గురించి ఏనాడు చర్చించింది లేదని అన్నారు. ధరలు తగ్గించాల్సిన అవసరం లేడు ఏర్పడిందని ప్రజల కొనుగోలు శక్తి దిగజారి పోతుందని, జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయని ప్రభుత్వాలు దీనిని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ నాగయ్య జిల్లా ఉపాధ్యక్షులు గురుకుల సైదులు జిల్లా సహాయ కార్యదర్శి దీంతోటి మధు జిల్లా ప్రధాన కార్యదర్శి పిడపర్తి భరత్, పివో డబ్ల్యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మేకల రాజేశ్వరి,కంచర్ల నర్సమ్మ, దగ్గుల మల్లయ్య,పులుసు సుజాత, కూసు జయసుధ, మల్లేశ్వరి, కామ్రూ, రామ తార, కావ్య , భూపాల్ రెడ్డి, ముప్పాని సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నత్తనడకన కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి

- అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వీడాలి
- స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కత్వ పనులను వెంటనే పరిశీలన చేయాలి
- వచ్చే పంటకు సాగునీటిని అందించాలి
- సిపిఎం డిమాండ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనుల నిర్మాణంలో ప్రభుత్వ అధికారుల కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో సంగెం గ్రామ పరిధిలోని ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు మాట్లాడుతూ ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను నవంబర్ 22 న ప్రారంభించిన నేటికీ 20 శాతం కూడా పనులు పూర్తి కాలేదన్నారు ఇప్పటికే రైతాంగం ఒక పంటను నష్టపోయిందని ఇదే రకంగా పనులు కొనసాగితే మరో పంట నష్టపోయే అవకాశం ఉందని వెంటనే పనుల జాప్యంపై ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే స్పందించి పనులను పరిశీలించాలని త్వరతిగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపున ధర్మారెడ్డి పల్లి కత్వ వద్ద నిర్మాణం చేస్తున్న సైడ్ వాల్ లో ఐరన్ వాడకుండానే కంకర సిమెంట్,డస్ట్ తో నిర్మిస్తున్నారని అది ఏరకంగా నాణ్యత ఉంటుందని ప్రశ్నించారు కాలువ మరమ్మత్తు పనుల వేగం కోసం అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఈనెల12 న చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ భీమనబోయిన జంగయ్య,నాయకులు ఆకులమారయ్య,నారి రామస్వామి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,అంగీటి దేవేందర్ రెడ్డి,దేశపాక రవి,నారి జంగయ్య నారి వెంకటేష్,రోండి మల్లేశం,కేసాని మల్లయ్య,రైతులు పబ్బతిమల్లేశం,ఏనుగు రాంరెడ్డి,సుర్కంటి రామ చంద్రారెడ్డి,కీసరీ లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

- సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ తో కలిసి ప్రారంభించి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని అన్నారు .కార్యక్రమంలో భాగంగా సుమారు 96 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంరెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్లు సూర పెల్లి వెంకటేష్, బల్గూరి శివ, ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు, మద్ది అజయ్ గోపాలమిత్ర శివాజీ, సుజాత రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షులు కొండా హర్ష వర్ధన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం చెర్వుమాదారం గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికీ బిజెపి మండల అద్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు చిత్రపటానికి పూలమాల వేసారు అనంతరం సుధాకర్ మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి ప్రతి ఏటా మార్చి 10న జరుపుకుంటారనీ,బాలికల విద్య, మహిళా సాధికారత కోసం కృషి చేశారని, ప్లేగు వ్యాధి సోకిన రోగులకు సేవ చేశారనీ. ఆమె త్యాగాన్ని స్మరిస్తూ దేశవ్యాప్తంగా నివాళులర్పిస్తారనీ, వ్యాధి సోకిన చిన్నారిని ఆసుపత్రికి తీసుకువెళుతూ ఆమెకు కూడా ప్లేగు సోకి 10 మార్చి 1897న మరణించారనీ తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలోని భిడేవాడాలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారనీ,ఆమె దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారనీ ,వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారనీ,బాల హత్య నిరోధక గృహాన్ని స్థాపించారనీ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబొయిన గోవింద రావు మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి,కొదమగుండ్ల స్వామీదాస్,గెల్లా గిరి,గెల్లా రామకృష్ణ, గ్రామ స్థానికులు పాల్గొన్నారు

# మాడుగుల బాపు శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షలు

- సుమారు ఐదు వందల మంది హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు
- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కాళేశ్వరం గ్రామం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో హనుమాన్ మాలధారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కాళేశ్వరంలోని విరాంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు మాడుగుల బాపు శర్మ మరియూ పవన్ శర్మ ఆధ్వర్యంలో దాదాపు ఐదు వందల హనుమాన్ భక్తులు అర్ధమండల (21రోజుల..) దీక్షలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాపు శర్మ మాట్లాడుతూ హనుమంతుడు అంటే అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, మరియు వినయానికి నిలువెత్తు రూపం. ఆయన శివుని 11వ రుద్రావతారం, ఏడుగురు చిరంజీవులలో ఒకరైన ఆంజనేయుడు, శ్రీరామ కార్యసాధకుడిగా, బుద్ధిమంతుడిగా, మరియు భక్తుల కష్టాలను తొలగించే సంకటమోచనుడిగా కీర్తించబడతాడు అని అన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలోసావిత్రిబాయి వర్ధంతి ఘనంగా బీసీ సంఘం సాయిని యాదగిరిఆధ్వర్యంలో నిర్వహించారు. సాయినిమాట్లాడుతూ భారత దేశ సామాజిక సంస్కరణల చరిత్రలో గొప్ప స్థానం సంపాదించిన మహనీయురాలు సావిత్రి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది ప్రతి సంవత్సరం మార్చి 10 న ఆమె వర్ధంతిని దేశవ్యాప్తంగా ఘనంగా స్మరించుకుంటారు 18 31 జనవరి 3 న మహారాష్ట్రలోని నయ గావ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జన్మించారు. ఆ కాలంలో మహిళలకు చదువు అనేది చాలా అరుదైన విషయం కానీ ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఆమె విద్యను అభ్యసించి సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసింది 1848 లో పూణేలో బాలికలకోసంభారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించడం ఆమె గొప్ప సేవగా గుర్తింపు పొందింది సావిత్రిబాయి పూలే కేవలం ఉపాధ్యాయురాలే కాకుండా మహిళల హక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహనీయురాలు సమాజంలో ఉన్న అంధ విశ్వాసాలు కుల వివక్ష లింగ అసమానతలను వ్యతిరేకిస్తూ ఆమె ఎన్నో ఉద్యమాలు చేసింది బాల్య వివాహాలు ప్రతి వ్యవస్థ వంటి చెడు ఆచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుడు శీలం స్వామి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ రైతు సంఘం నాయకులు యాస రంగారెడ్డి కామ్రేడ్ కొండూరు సత్తయ్య (అలియాస్) చంటి,మస్కు నరసింహ బీఎస్పీ జిల్లా నాయకులు పాలేర్ల నరేష్ బీసీ నాయకులు మెరుగు వెంకటేశం దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలకు ఇండ్లు కట్టించాలి

- కూల్చినవాటికి నష్టపరిహారం చెల్లించాలి.
- అక్రమ కేసులు ఎత్తివేయాలి..
- యర్రా శ్రీనివాసరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలో 2013 నుంచి ఇండ్లు నిర్మించుకొని నివాస ఉంటున్న ప్రజలపై ప్రభుత్వం పోలీసులు దాడి చేసి ఇళ్లను నేలమట్టం చేశారు భూధాన్ వెలుగుమట్ల ప్రజలు నిర్వాసితులు గా మారారు సర్వం కోల్పోయారు వారందరికీ వెలుగుమట్ల భూదాన్ భూములలోనే ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలి కూల్చివేతల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని. అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈరోజు అంబేద్కర్ భవనంలో వెలుగుమట్ల భూదాన్ ఇండ్ల నిర్వాసితుల కు మద్దతుగా సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ నవీన్ రెడ్డి అధ్యక్షతన నిరసన సభ ధర్నా జరిగింది. ఈ సభలో యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ భూదాన్ భూముల లో వెలుగుమట్ల ప్రాంతంలో పేద ప్రజలు 2013 సంవత్సరం నుండి గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వ భూమి కనుక ప్రభుత్వమే వారికి మౌలిక వసతులు కల్పించి పట్టాలు అందజేసి ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల చొప్పున అందించాల్సింది పోయి అద్దాంతరంగా అక్రమంగా దుర్మార్గంగా గత నెల 24వ తేదీన అర్ధరాత్రి వేలాది మంది పోలీసులతో రెవెన్యూ అధికారులతో ఉన్నపలంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా. హెచ్చరికలు లేకుండా బుల్డోజర్లతో నేలమట్టం చేసి వారిని సర్వం కోల్పోయే విధంగా నిర్వాసితులు చేయటం దుర్మార్గపు చర్య ప్రభుత్వం. ఒకవైపున ప్రజా పాలన ఇందిరమ్మ పాలన అని చెప్పుకుంటూ ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని ఆ నిర్మాణాలకు వేలాది కోటి రూపాయలు కేటాయించామని వాగ్దానాలు చేస్తూ .మరోవైపు భూదాన్ భూములలో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న ప్రజలపై దాడి చేయటం ఈ ప్రభుత్వ తప్పుడు చ ర్య. 1951 లో కలవల రాజారాం అనే వ్యక్తి తన 61 ఎకరాల భూమిని భూదాన్ బోర్డుకి వినోబాభావే ఆశయాలకు అనుగుణంగా ఆయన పిలుపులో భాగంగా ఆ భూమిని ఇవ్వడం జరిగింది ఆ తర్వాత భూధాన్ బోర్డు ఇల్లు నిర్మించుకున్న పేదలకు 2014 సంవత్సరంలో సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది దాని ఆధారంగా ప్రభుత్వం పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి కానీ దుర్మార్గంగా ఇండ్లను కూల్చడం దారుణం. భూదాన్ భూమిని ప్రభుత్వమే ఆక్రమించడం జరిగింది. దీనికి నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజాతంత్ర పార్టీలు .ప్రజా సంఘాలు కార్మిక కర్షక రైతు మహిళా విద్యార్థి సంఘాలు వెలుగుమట్ల భూనిర్వాసితులకు మద్దతుగా అనేక ఉద్యమాలు చేశారు. ప్రభుత్వం అప్పుడు స్పందించి పట్టాలిస్తామని ప్రకటన చేశారు. ఆ పట్టాలను వెలుగుమట్ల భూదాన్ భూములను ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయ లు కేటాయించాలని . కూల్చివేతలో నష్టం జరిగిన ప్రతి ఇంటికి సర్వే చేసి విలువ గట్టి నష్టపరిహారం చెల్లించాలని. తాత్కాలిక జీవనం కోసం లక్ష రూపాయల కేటాయించాలని నిర్వాసితుల పోరాటాల సందర్భంగా పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నది. వెలుగుమట్లలోని పట్టాలి వాళ్ళని వేరే ప్రాంతాలు కేటాయిస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు... ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే మీరా ఎంఎ జబ్బార్ దొంగల తిరుపతిరావు బండారు రమేష్ మెరుగు రమణ సిపిఎం పార్టీ వన్ టౌన్ టూ టౌన్ అర్బన్ కార్యదర్శులు ఎస్కే నాగుల్ మీరా బోడబట్ల సుదర్శన్ బత్తిని ఉపేందర్ ఎస్.కె మెహ రున్నిస బేగం భాగం అజిత అమరావతి కూరపాటి శ్రీను కూచిపూడి నరేష్ వీరభద్రం బడే మియా గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు...



## విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేత

- 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు

**చౌటుప్పల్, మార్చ్ 10, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ట్రాన్స్కో ఏఈ సతీష్‌కు 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు మంగళవారం వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. 17వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఏఈ సతీష్ ను కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి కోరారు .ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటం పెద్దగోని రమేష్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాధవి గోపాల్, నాయకులు చింతల సాయిలు,17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె యూసుఫ్ చౌటుప్పల్ మున్సిపల్ ఐఎన్టియుసి అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్&బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఎస్.ఆర్&బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పరిసరాల పరిశుభ్రత, తాగునీటిసంబంధిత పైప్ లైన్ల శుభ్రత,గ్రంథాలయంలో నిరుపయోగ వస్తువులు, మరమ్మత్తులు చేయాల్సిన పరికరాలను లైబ్రరీ కమిటీ గుర్తింపు తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేయపట్టడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.విద్యార్థులు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో సామాజిక బాధ్యత తో ప్రతి విద్యార్థి ఈబృహత్తర ప్రణాళిక లో భాగస్వాములుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్, కళాశాల ఆర్ట్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.పిచ్చయ్య, వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## వెర్బల్ రీజనింగ్ లో సర్టిఫికెట్ కోర్సు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో వెర్బల్ రీజనింగ్-క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అనే అంశంపై నెలపాటు నిర్వహించనున్న సర్టిఫికేట్ కోర్సు మంగళవారం ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు. విభాగాధిపతి పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూఈ కోర్సు ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, గణిత సమస్యలను వేగంగా పరిష్కరించే నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సీహెచ్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



## రంజాన్ ఏర్పాట్లపై కలెక్టర్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

- ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత చర్యలకు ఆదేశాలు





**మంచిర్యాల: మార్చ్ 10 (క్రైమ్ మిర్రర్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, పారిశుధ్య పనులు చేపట్టాలని యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి, జి. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం తదితర అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో అవసరమైన శుభ్రత, పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.ఈ చర్యల వల్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని మహమ్మద్ ఇలియాజుద్దీన్ పేర్కొన్నారు.



# 2వ రోజు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

- పనులను పర్యవేక్షిస్తున్న
- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో 2వ రోజు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం భాగంగా కేసారం కాలనీ, పాత ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అనేకముగా ఉన్నాయి. గ్రామం శుభ్రం కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం రెండవ రోజు ఏర్పాటుచేసి ప్రైవేట్ సిబ్బందితో శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సూరపల్లి వెంకటేష్, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ నవీన్ గౌడ్, రేవన పెల్లి గోపాల్, పెద్దగోని గిరి, బానోతు కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బంది, పున్నం యాదగిరి, రేవనపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమానత్వంకై,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే

- ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతదేశంలో మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం, కుల వివక్ష నిర్మూలన కోసం,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని ఆమె వర్ధంతిని శనివారం వలిగొండ మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే యొక్క చిత్రపటానికి ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యారాణి,పట్టణ అధ్యక్షురాలు శీలం ఇందిరలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తన భర్త అయిన జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను1848 లో ఆమె ప్రారంభించారని అన్నారు.వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు.కుల వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తి,స్త్రీ సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారని వారు తెలిపారు.కుల వ్యవస్థపై పోరాటంతో పాటు,కులమత భేదాలు లేని సమాజం కోసం,అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు.మహిళల హక్కుల కోసం వారి సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని వారు కొనియాడారు. అన్ని సామాజిక మూస ధోరణులను ఛేదించారు.కులమత భేదాలు లేని సమాజం కోసం,అట్టడుగు వర్గాల హక్కుల కోసం సామాజిక అసమానతలను అంతం చేసి,అందరికీ సమానత్వం సాధించాలనే లక్ష్యంతో సామాజిక విప్లవకారిణిగా అనునిత్యం పోరాడారని ఆమె స్ఫూర్తితో సామాజిక న్యాయంకోసం, అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శోభ, లక్ష్మీ, శోభ, పద్మ, జయమ్మ, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడైతే ఇండ్లు కూల్చారో అక్కడే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- బండారి ఐలయ్య
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో ఉన్న వెలుగుమట్ల భూ నిర్వాసితులను పరామర్శించడానికి వెళ్లిన ఆ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలకు సంబంధం లేనటువంటి బోధన్ భూమిలో పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకొని సరైన ఉపాధి లేక,కాయో కష్టమో చేసి అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నటువంటి వెలుగుమట్ల ప్రజలపై ఒక్కసారిగా ప్రభుత్వ యంత్రాంగం విరుచుకుపడి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా హెచ్చరికలు లేకుండా వారి గూడును చిత్రం చేసినటువంటి పరిస్థితి మన కళ్ళ ముందు ఇంకా కదిలాడుతూనే ఉంది. వెలుగుమట్లలో ఇల్లు కూల్చి అంబేద్కర్ భవనంలో నిర్బంధించి ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు కూడా అందించడం లేదని తాగడానికి నీళ్లు లేని పరిస్థితి తినడానికి తిండి లేని పరిస్థితుల్లో ఆ వెలుగుమట్ల భూ నిర్వాసితులు బిక్కుబిక్కుమంటూ అంబేద్కర్ భవన్లో గడుపుతున్నారని, ఇప్పటికైనా జిల్లా మంత్రులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గురించి ఆలోచించి వారికి సరైన న్యాయం చేయాలని, ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఇండ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని, నమ్మి ఓట్లు వేసి గద్దని ఎక్కించిన ప్రజలను నట్టేట ముంచుతున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం వెలుగుమట్ల భూనిర్వశితులకు న్యాయం చేయకపోతే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకత్వంలో బలమైనటువంటి ఉద్యమాలకు శ్రీకారం చుడతాం అని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ బజ్జూరు వెంకటరామిరెడ్డి గిరి పాముల మోహన్రావు షేక్ సుబహాన్ సుదర్శన్,వి వి రావు, లక్ష్మీ,జానకి సురేష్, ఉమాశంకర్ మాధవరావు జాన్ రెడ్డి పటేల్ సంగమ్మ అన్నపూర్ణ మస్తాన్, శ్రీకాంత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

# అనాధ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించిన దశరథ్ నాయక్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలం గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ అమర్ సింగ్ నాయక్ ఆకస్మిక మరణం బాధాకరం అని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జరుపుల దశరథ నాయక్ అన్నారు. మంగళవారం తన ట్రస్ట్ ద్వారా తక్షణసాయంగా రూ.5వేలు, స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ రూ. 10వేలు అమర్ సింగ్ కుటుంబానికి అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో తుప్పరి వెంకటేష్ ఆకస్మికంగా మృతి చెందారు. రెండు సంవత్సరాల క్రితం అతని భార్య కూడా చనిపోవడం జరిగింది. ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారని విషయం తెలుసుకున్న వెంటనే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్టు ద్వారా రూ.5వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. తుప్పరి వెంకటేష్ ఇద్దరి పిల్లలకు అండగా పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ నేనున్నాను అంటూ ధైర్యం చెప్పి తన ట్రస్ట్ తరపున పిల్లలు చదివినంత కాలం చదివించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ వార్డు సభ్యులు శీను నాయక్ నాయకులు కిషన్ వెంకటేష్ అంజి కృష్ణ శ్రీకాంత్ మురళి మల్లేష్ రాజు నరేష్ రవి సక్రు భాస్కర్ గోపియా మహేష్ శీను శేఖర్ శ్రీశైలం రాజు జానియా దశరథ్ చందర్ లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు బీరువాలు కార్పెట్లు అందజేసిన మునుగోడు సర్పంచ్

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా
- అభినందించిన పాఠశాల సిబ్బంది
- సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు మార్చ్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు.చదువుకున్న పాఠశాల పై ప్రేమతో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ .. సమాజంలో అసమానతలు మీద అలుపెరగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప మహనీయురాలు భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాఠశాలలో సౌకర్యార్థం పాఠశాలకు మూడు బీరువాలు మరియు విద్యార్థులు స్టడీ అవర్ లో మైదానంలో కూర్చొని చదువుకోవడానికి ఆరు కార్పెట్లు తమ సొంత వ్యయంతో అందజేశారు.. అడగకముందే పాఠశాలపై ఉన్న ప్రేమతో విద్యార్థులకు సౌకర్యార్థం బీరువాలు,కార్పెట్లు అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది అభినందించి కృత్ఞతలు తెలిపారు.. సర్పంచ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.. పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలతో కలిసి సర్పంచ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాఠశాల తరుపున సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు..మహిళ టీచర్లను,సిబ్బందిని సర్పంచ్ శాలువాలతో సన్మానించారు... పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, బాబురావు, రాజేశ్వర్,మహిళ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..





## కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలకు ఘన సన్మానం

**చౌటుప్పల్. మార్చి 10. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ 17వ వార్డు కౌన్సిలర్ గా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి చింతల ఉమామహేశ్వరిసాయిలును మంగళవారం ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 17వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మున్సిపల్ ఐఎన్టియుసి అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఐఎన్ టి యుసి మండల ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ చాంద్ పాషా, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, ఐఎన్టియుసి భవన నిర్మాణ కార్మిక నాయకులు దట్టిక లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి డ్రైవర్ కు జై దుర్గామాత లారీ డ్రైవర్ యూనియన్ ఆర్థిక సహాయం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ గవ్వల అనిల్ ఇటీవల లారీ పట్టా కడుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో కాలికి గాయాలు కావడంతో విషయాన్ని తెలుసుకున్న తోటి డ్రైవర్స్ జై దుర్గామాత లారీ డ్రైవర్ యూనియన్ వారు గవ్వల అనిల్ ని పరామర్శించి 25000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలాంటి డ్రైవర్స్ కి ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు జై దుర్గామాత లారీ డ్రైవర్స్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండ వినయ్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్,వనమోని గోపాల్, ప్రదానకార్యదర్శి దూసరి శ్రీశైలం, మద్ది అశోక్, అంతటి కృష్ణ, బద్దుల శివశంకర్, బోయ శ్రీను,చేరుకుపల్లి కృష్ణ, జనగాం వెంకటేష్,అలాగే లారీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- పూర్వ విద్యార్థుల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు
- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
- మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984- 89 విద్యా సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో రెండు లక్షల రూపాయలతో పాఠశాలలో ఏర్పాటు చేసిన భక్త రామదాసు స్మారక గ్రంథాలయాన్ని నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, చదువు నేర్పిన గురువులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ప్రస్తుత వారి వృత్తి, ప్రవృత్తి, కుటుంబ పరిస్థితులను తెలియజేస్తూ అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1984- 89 విద్యాసంవత్సరాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా అభివృద్ధి చేయడంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకునేందుకు పాఠశాలలో రెండు లక్షల రూపాయలతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు తమ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని నిత్యం సద్వినియోగం చేసుకుంటూ తమ ప్రతిభ సామర్థ్యాలను మరింత పెంచుకుంటూ తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిద్ధార్థ యోగా ఆశ్రమం ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్రరావు, నాటి ఉపాధ్యాయులు ప్రస్తుత రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గండికోట భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గురువులు రాజు, సుధా, ఝాన్సీ, ప్రభాకర్, గుప్తా, పూర్వ విద్యార్థులు కొరవెల్లి శ్రీనివాసరావు, రాయపూడి పురుషోత్తం, గెల్లా లక్ష్మీనారాయణ, ములుగు రాఘవేంద్రరావు, మల్లికార్జున్, శ్రీనివాసరావు, కనపర్తి పాపారావు, విజయ్ సింగ్, అజయ్ సింగ్, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రమీల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పై రైతులకు అవగాహన సదస్సు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** భూముల రీసర్వేపై మండల పరిధిలోని గుండ్ల సింగారం దిర్శన పల్లి గ్రామాల్లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రీ సర్వే వలన భూతగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రజలు కూడా రి సర్వేకు సహకరించాలని, రీ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి భూధార్ నెంబరు కూడా సర్వే పూర్తి అయిన తదుపరి కేటాయించాడు వుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్వే మరియు ల్యాండ్ రికార్డుల సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆర్ ఐ అసన్ హమ్మద్, సర్వేయర్,జిపిఓ కవిత ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధుల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా,మార్చి 10,క్రైమ్ మిర్రర్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు,మున్సిపల్ వార్డు సభ్యులు,చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, దాని ప్రకారం జూన్ 12వ తేదీ వరకు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో పది థీమ్ లను వివరించాలన్నారు. ఈనెల 12న ప్రజాప్రతినిధులకు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ,జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డి.ఎం.హెచ్. ఓ మనోహర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అబద్ధాల ప్రచారం మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**భూదాన్ పోచంపల్లి, మార్చి10(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల డబ్బుతో కేరళ రాష్ట్రంలో అబద్ధపు ప్రచారం చేస్తూ మలయాళ పత్రికల్లో కోట్ల రూపాయల ప్రకటనలు ఇస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు. ఇప్పటికైనా అబద్దాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి , కేరళలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ( ఎల్డిఎఫ్ ) ప్రభుత్వానికి 'నక్కకు నాగలోకానికి' ఉన్నంత తేడా ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని నెలకు 4,000 పింఛను హామీ ఇప్పటికీ నెరవేర్చలేదని, నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని, రైతు భరోసా ఐదు విడతల్లో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికే మూడు దఫాలు ఎగగొట్టారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు 'కూలీ బంధు' పేరుతో రెండు సంవత్సరాలుగా కేవలం సర్వేలు మాత్రమే చేస్తున్నారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ బాయే, దళిత బంధు బదులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బంధు ఎక్కడా అమలు చేశారని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ లేదు, ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి జిల్లాకు వచ్చి మూసీ మురికిని అరికడతామన్న హామీ గుర్తులేదా..ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రి కేరళ రాష్ట్రంలో మాత్రం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదల నివాసాలపై బుల్డోజర్లు పంపి ఇళ్లను కూల్చి ప్రజలను రోడ్డుపైకి నెట్టిన సంఘటన ప్రజలు మరిచిపోతారని అన్నారు. కేరళ రాష్ట్రంలోని ఎర్రజెండా ప్రభుత్వం పేదల కోసం 5 లక్షల పక్కా గృహాలను నిర్మించి ఒకే రోజు గృహప్రవేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. దళితులను పూజారులుగా నియమించి శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్షకు సవాల్ విసిరిందని, వివక్షపై యుద్ధం ప్రకటించిందని ఆయన కొనియాడారు. ఇది సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని తెలిపారు. మన




రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో నాగర్‌కర్నూల్ పరిధిలో పసిపాప మరణించిన ఘటనలో ఇప్పటికీ ఆధిపత్య కులాల వారికి రాజకీయ మద్దతు కొనసాగుతుందో ఈ ఒక్క ఘటన ద్వారా తెలిసిపోయిందని అన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నీతి ఆయోగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రామికుల హక్కుల కోసం 'లేబర్ కోడ్స్'కు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ముందుండి పోరాటం చేస్తోందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్న మన రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో కార్మికులపై భారం మోపుతూ 11 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక చట్టం తెచ్చి చట్టబద్ధ హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమేనని తెలిపారు. కేరళలో భూమి లేని పేదలకు భూమి హక్కులు కల్పించే కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, డిగ్రీ వరకు ఉచిత విద్య అందిస్తూ ప్రజా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. కానీ మనరాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రాల్లో ఇన్సూరెన్స్ పేరుతో వైద్య రంగాన్ని కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, విద్యను కార్పొరేట్ రంగానికి అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇతర రాష్ట్రాల్లో అబద్ధపు ప్రకటనలు మాని మన రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము అమలు చేయాలని నర్సింహ సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు పగిళ్ళ గంగారెడ్డి, మల్లారెడ్డి, బాత్క బిక్షపతి, కాగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.. ఎంపీపీఎస్ గణేష్ నగర్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



- విద్యార్థులను అభినందించిన ఎంఈఓ శంకర్ రాథోడ్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో గణేష్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం 'స్వపరిపాలన దినోత్సవం' కన్నులపండువగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులకు పాఠాలు బోధించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి స్థానిక మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల బోధనా పద్ధతులను పరిశీలించి వారిని అభినందించారు. ఎంఈఓ శంకర్ రాథోడ్ ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్వపరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల సిబ్బంది కృషి గణనీయమని ప్రశంసించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా విని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశీస్సులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ.. స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొన్నారని, ఇదే ఉత్సాహంతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయురాలు సుధ మాట్లాడుతూ... క్రమశిక్షణ లేని విద్యార్థి జీవితంలో రాణించలేదని, చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్, శరత్ బాబు, సరోజ, సంతోష పాల్గొన్నారు.

# గ్రామాల్లో శునకాల స్వైర విహారం

పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది

స్టెరిలైజేషన్ లేక ప్రమాదకరంగా మారుతున్న వీధి కుక్కలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో వీధి కుక్కల స్వైరవిహారం గణనీయంగా పెరిగింది. శునకాల నియంత్రణ చర్యలు, టీకాలు మరియు స్టెరిలైజేషన్ సక్రమంగా లేకపోవడం వల్ల వీధి కుక్కల జనాభా అపరిమితంగా పెరుగుతుంది, దీంతో ప్రజలపై దాడులు పెరిగి, రేబిస్ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడానికి, వాటిని పట్టుకుని, స్టెరిలైజేషన్ చేసి, తిరిగి వదిలేయాలి కానీ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో వాటి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. నిత్యం ఎక్కడో ఒక చోట అవి స్వైర విహారం చేస్తుండటంతో వాటి బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. వీరిలో చిన్న పిల్లలు కూడా ఉంటున్నారు. టీకాల కోసం ఆసుపత్రుల వైపు బాధితులు పరుగులు తీస్తున్నారు. అయితే కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చర్యలు లేకపోవడంతో పెద్ద సమస్యగా తయారై.. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.

# రాజ్యసభ ఎంపి గా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(క్రైమ్ మిర్రర్):** రాజ్యసభ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కలిశారు హైదరాబాదు సెక్రెటేరియట్ లో నరేందర్ రెడ్డి చాంబర్లో కలిసిన ఐలయ్య యాదవ్ వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరెంటు బిక్షపతి నాయక్,సిలువేరు నరసింహులు, నెట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందజేసిన నాయకులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన కొంపెల్లి శంకరయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి సోమవారం సాయంత్రం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు, ఈ విషయం గంజి వెంకటేష్ ద్వారా తెలుసుకున్న కర్నాటి విద్యాసాగర్ కెవిఎస్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్, గంజి వెంకటేశం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేశారు, భవిష్యత్తులో కుటుంబానికిఅందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ కలిమి కొండ పారిజాత జనార్దన్ శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, చెరుపల్లి కృష్ణ, చెరుపల్లి అనూష్, చెరుపల్లి నరేష్ ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ మార్చి 10 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ :99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సాధ్యం

**సర్పంచ్ పాలకి సురేష్**

**కోదాడ, మార్చి 10( క్రైమ్ మిర్రర్):** కోదాడ మండల అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సాధ్యమని దొరకుంట సర్పంచ్ పాలకు సురేష్ అన్నారు. మండల పరిధిలోని దొరకుంట నుండి కాపుగల్లు రోడ్డు 14 కోట్లతో డబల్ రోడ్ గా శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలవా, బొకేతో ఘనంగా సత్కరించిన సర్పంచ్ పాలకే సురేష్ గ్రామ పెద్దలు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దొరకుంటకు కాపుగల్లు కు ఎనలేని సంబంధాలు ఉన్నాయని ఆ సంబంధాలు కొనసాగాలంటే రహదారులు ప్రధానమని అలాంటి రహదారిని 14 కోట్లతో డబల్ రోడ్డుగా శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు,



మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, పత్తిపాక కృష్ణ, ఒగ్గు నాగేంద్రబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందాం

**ఆరోగ్యమే మహాభాగ్యం...**



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** చెత్తవేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ మాదాపూర్ సర్కిల్ 50 శానిటేషన్ సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదాపూర్ డివిజన్ లోని పార్వత్ నగర్ మరియు తదితర వద్ద బహిరంగ ప్రదేశంలో చెత్త వేయకుండా ఆపిల్ పండ్లను మరియు గులాబీ పూవుతో అవగాహనా కలిపించిన జిహెచ్ఎంసి సిబంది శానిటేట్రీ ఫిల్డ్ అసిస్టెంట్ అజహరుద్దీన్ మాదాపూర్ లోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని, చెత్తను వాహనాల్లోనే వేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. నగరాన్ని, మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని కోరుతూ గులాబీ పువ్వులిచ్చి, పండ్లను ఇచ్చి ప్రజలను వేడుకున్నారు.

# పీ ఎన్ జీ గ్యాస్ పైప్ లైన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి

**కోదాడ మార్చి 10(. క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: పీ ఎన్ జీ ఆర్ బి 2.0 డ్రైవ్ లో భాగంగా ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ సప్లై చేయడానికి స్మార్ట్ మీటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్. పి. జి తో పోలిస్తే పైప్ లైన్ గ్యాస్ ధర తక్కువ మరియు ప్రమాదాలు జరగడానికి వీలు లేకుండా అందరికి ఉపయోగకరం గా ఉంటుంది అని ఆమె అన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాను రాను నియోజకవర్గం మొత్తం ఇదే విధంగా పైప్ లైన్ గ్యాస్ సప్లై కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెగా గ్యాస్ కంపెనీ మేనేజ్మెంట్, మరియు వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు





# తొలి మహిళా ఉపాధ్యాయురాలికి నివాళు లర్పించిన మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు

**హైదరాబాద్, మార్చి10(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ లక్డీకపూల్ మీడియా పాయింట్ లో మంగళవారం బీసీ టైమ్స్ అధినేత సంగం సూర్యారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ హాజరై చదువుల తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన తీరు విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి పంతులమ్మగా పేరు సంపాదించుకున్న తీరు నేటి యువతీయువకులు సావిత్రి బాయి బాటలో నడిచి సమసమాజ స్థాపనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ,రిటైర్డ్ ఏసీపీ తుమ్మలపల్లి నారాయణ, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ సోమ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ కొంకటి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాల పంపిణీ



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామములో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించారు. కార్యక్రమాన్ని సర్పంచ్ గాదుదుల లింగరాజు యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆవులు, గేదెలు 4 నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దూడలకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ గాదుదుల లింగరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశువులు వ్యాధి బారిన పడకుండా టీకాలు వేయించడం రైతుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువుల వైద్యాధికారి శంకర్,ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**ఉపాధ్యాయుల హక్కుల కోసం పీఆర్‌టీయూ నిరంతరం పోరాటం: ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 10:** పీఆర్‌టీయూ టీఎస్ మిర్యాలగూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కురియ తండా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు మేకల సత్యనారాయణ రెడ్డికి అభినందన సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం 1971 నుండి పీఆర్‌టీయూ సంఘం బాధ్యతాయుతంగా పని చేస్తూ ఉపాధ్యాయుల హక్కులను కాపాడుతుందని తెలిపారు. అనేక జీవోలను ప్రభుత్వాల ద్వారా సాధించడంలో పీఆర్‌టీయూ కీలక పాత్ర పోషించిందన్నారు. ఉపాధ్యాయుల ఆరోగ్య రక్షణ కోసం హెల్త్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం త్వరలో అమలు చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గురుకులాల సమయసారిణి మార్పు త్వరలోనే అమలు కానుందని, ఇప్పటికే మైనారిటీ గురుకులాలకు టైమ్ టేబుల్ అమలు చేయించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించే బాధ్యతను పీఆర్‌టీయూ తీసుకుంటుందని అన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జీవో నంబర్ 25 రేషనలైజేషన్‌ను సవరించి వేసవి సెలవుల్లోనే పదోన్నతులతో కూడిన బదిలీలు నిర్వహించేలా ముఖ్యమంత్రిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కేజీబీవీ సీఆర్‌టీలకు మినిమమ్ టైమ్ స్కేల్, సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాల పెంపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. పెన్షనర్ల పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఉద్యోగులు పదవీ విరమణ చేసే రోజునే అన్ని బకాయిలు చెల్లించే విధానం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి, మేకల జానారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు పాదూరి యాదగిరి రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ అధ్యక్షుడు చింత మధు, ప్రధాన కార్యదర్శి గు(రం రమేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యడవల్లి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండల, జిల్లా స్థాయి ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై మేకల సత్యనారాయణ రెడ్డిని సన్మానించారు.



# సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**-ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి**

**-అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్**

**చౌటుప్పల్,మార్చి10, క్రైమ్ మిర్రర్:** ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ పాల్గొని మాట్లాడుతూ... భారతదేశం తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయిపూలే చేసిన సేవలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నత కోసం ఎంతో పాటుపడ్డారని అన్నారు. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఉదరి వెంకటేష్ మహాజన్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బుర్రి సుధాకర్, చేకూరి బాబు, ఎమ్మార్పీఎస్ పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్ కుమార్, బోయ అరవింద్ లు పాల్గొన్నారు.

# గౌతమ్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రుల సమావేశం.

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** గౌతమ్ స్కూల్‌లో విద్యార్థుల విద్యను మరింత ఆధునికంగా మరియు ప్రభావవంతంగా చేయడానికి డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించడం జరుగుతుంది అని ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులు స్మార్ట్ బోర్డులు, డిజిటల్ కంటెంట్ మరియు విజువల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ నేపథ్యంలో స్కూల్ మేనేజ్ మెంట్ తల్లిదండ్రులకు డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రయోజనాలను వివరించడానికి లీడ్ ఆర్గనైజేషన్ తో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఎలా పనిచేస్తాయి, విద్యార్థుల అభ్యాసంలో అవి ఎలా సహాయపడతాయి అనే విషయాలను వివరించారు. అలాగే తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. స్కూల్ అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఇలాంటి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ యాజమాన్యం కనపర్తి కోటేశ్వర రావు, నాగేశ్వర రావు, చక్రధర్ మరియు లీడ్ ఆర్గనైజేషన్ రీజినల్ మేనేజర్ సయ్యద్ జానిమియా , ఏరియా మేనేజర్ ఇలియాస్ లు పాల్గొన్నారు.






# మంచినీటి కొరతపై చర్యలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో 1మరియు2 వార్డులలో నీటి కొరత పై గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ స్పందించారు. మంగళవారం శంభు లింగేశ్వర స్వామి గుడికి ఎదురుగా బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా మరిన్ని చర్యలు తీసుకుంటామని, గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాము ఎప్పటికప్పుడు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ,వార్డు సభ్యులు ఉప్పుల వీరు యాదవ్, దాసబోయిన మంగమ్మ గోవర్ధన్, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సంగినేని సురేందర్, గ్రామ పెద్దలు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలల్లో చేరితే పిల్లల భవిష్యత్తుకే ప్రమాదం!

**గండిపేట్ :. ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ మండల పరిధిలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొన్ని విద్యాసంస్థలు తప్పుడు ప్రచారంతో తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రెజోనెన్స్ స్కూల్, శ్రీవిద్య స్కూల్, ఫైన్ ఇస్లామిక్ స్కూల్, మరియు ఇన్‌సైట్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి సంస్థలు సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మరికొన్ని పాఠశాలలు తమకు సీబీఎస్ఈ గుర్తింపు ఉందని, ఆ పాఠ్యప్రణాళికను అమలు చేస్తున్నామని తప్పుడు సమాచారం ఇస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తేలింది. అధికారికంగా కేవలం 12 పాఠశాలలకే గుర్తింపురాజేంద్రనగర్ మండలంలో ప్రస్తుతం కేవలం 12 పాఠశాలలకు మాత్రమే సీబీఎస్ఈ గుర్తింపు ఉందని, మిగిలిన పాఠశాలలన్నీ రాష్ట్ర పాఠ్యప్రణాళిక ఎస్ ఎస్ సి ప్రకారమే నడవాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి విలువైన విద్యా సంవత్సరాన్ని నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. విద్యాశాఖ విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం.. భారతి విద్యా భవన్స్ విద్యాశ్రమ్, ఒలివ్‌మౌంట్ గ్లోబల్ స్కూల్, మహేష్ విద్యా భవన్, బ్రిగేడ్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎడిఫై వరల్డ్ స్కూల్, లోటస్ నేషనల్ స్కూల్, గేట్‌వే ఇంటర్నేషనల్ స్కూల్, సాలిటైర్ గ్లోబల్ స్కూల్ (ఉప్పర్‌పల్లి & కాటేదాన్), గ్రీన్విచ్ అకాడమీ (కేంబ్రిడ్జ్), మరియు కేంద్రీయ విద్యాలయాలకు మాత్రమే తగిన గుర్తింపు ఉంది. తల్లిదండ్రులు ప్రవేశాలు తీసుకునే ముందు పాఠశాల గుర్తింపు పత్రాలను సరిచూసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల సమాచారాన్ని విద్యాశాఖకు అందజేయాలని ఎంఈఓ కోరారు.